జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు
ఎడిటర్ : 90520 45435

శుక్రవారం 09-01-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :223 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : కాసే అమృత

## వీధిలో ప్రతి కుక్కను తరలించమని మేము చెప్పలేదు: సుప్రీంకోర్టు



వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల దగ్గరి నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. వీధి కుక్కల అంశం పై గురువారం కూడా విచారణ జరిగిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. పేజి 2లో

## భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు..

### కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..!



ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించేందుకు ట్రంప్‌నకు అధికారం లభిస్తుంది . ఈ బిల్లుకు సంబంధించి రిపబ్లికన్ సెనెటర్ లిండ్జీ గ్రాహమ్ ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టు చర్చనీయాంశమైంది.

ట్రంప్ తో భేటీ అయ్యి పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు గ్రాహమ్ తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. పేజి 2లో

## మమతా బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారు..

### ఈడీ సంచలన వ్యాఖ్యలు



2లో

## మాడుగుల హల్వా..

### టేస్ట్ అదిరింది: సీఎం చంద్రబాబు



గుంటూరు కలెక్టరేట్: గుంటూరు నగర శివారులో సరస్ ప్రదర్శన – అఖిల భారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. పేజి 2లో ▶

## మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం:

### సీఎం రేవంత్

- 400 సీట్ల నినాదం: 2024 ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు ఆశించింది రాజ్యాంగాన్ని మార్చడానికేనని ఆయన వ్యాఖ్యానించారు.

- కాంగ్రెస్ పోరాటం: కాంగ్రెస్ పార్టీ ప్రజలను అప్రమత్తం చేయడం వల్లే బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని, తద్వారా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం ప్రస్తుతానికి వాయిదా పడిందని పేర్కొన్నారు.
- కార్పొరేట్ శక్తులు: దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.



2లో

## హైదరాబాద్‌లో భారీగా చైనా మాంజా పట్టివేత



హైదరాబాద్: నగరంలో నిషేధిత చైనా మాంజాను అధికారులు భారీగా పట్టుకున్నారు. దీని విలువ రూ. 1.2 కోట్లు ఉంటుందని అంచనా. దిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి దుకాణాదారులు చైనా మాంజాను తెప్పించే క్రమంలో వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీనిపై నిషేధం ఉన్నప్పటికీ దుకాణాదారులు దీన్ని తెప్పిస్తున్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో అవి తెగి మాంజా గాలిలో వేలాడుతున్నాయి. దీంతో వాహనాలపై ప్రయాణించేవారికి చుట్టుకొని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

## బాగున్నారా.. అమ్మా..

### మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



గజ్వేల్: ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ (ఖజ=) ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. పేజి 2లో

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెరపైకి నదీ జలాల అంశం: బండి సంజయ్



2లో

## చెట్టును ఢీ కొన్న కారు... నలుగురు విద్యార్థుల దుర్మరణం



శంకర్‌పల్లి: రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. మీర్జాగూడ వద్ద చెట్టును కారు ఢీ కొట్టిన ఘటనలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు ఐసీఎఫ్ఏఐ వర్సిటీ విద్యార్థులు కాగా, మరొకరు ఎంజీఐటీ విద్యార్థి. మృతులను సూర్యతేజ, సుమిత్, శ్రీనిఖిల్, రోహిత్‌గా గుర్తించారు. నక్షత్ర అనే విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరంతా మోకిల నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## తిరుమలలో పెరిగిన రద్దీ



వైకుంఠ ద్వార దర్శనానికి గురువారం ఆఖరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు తరలివచ్చారు. దీంతో ఆలయ మాఢవీధులు భక్తుల గోవిందనామ స్మరణతో మారుమ్రోగిపోతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా శిలాతోరణం వరకు క్యూ లైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న 85,752 మంది తలనీలాలు సమర్పించుకోగా 19,443 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.69 కోట్లు


## గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

### వెంటనే గుర్తించడంతో తప్పిన ప్రమాదం



రాయదుర్గం పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో రన్నింగ్ గూడ్స్ ఇంజన్ నుంచి బోగీలు విడిపోయిన ఘటన కలకలం రేపింది. మొలకలమూరు నుంచి జిందాల్‌కు వెళ్లే గూడ్స్ రైలు.. రన్నింగ్‌లో ఉండగా, 4వ వ్యాగన్ వద్ద లింక్ కట్ కావడంతో సుమారు 45 బోగీలు.. పేజి 2లో

## పరకామణి కేసు.. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి: హైకోర్టు




అమరావతి: పరకామణి చోరీ కేసు నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై.. తితిదే, పోలీసు అధికారులు కేసును బలహీనపర్చారని హైకోర్టు వ్యాఖ్యానించింది. సీఐడీ, ఏసీబీ నివేదికల్లో నిందితుడు రవికుమార్, కుటుంబ సభ్యులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు స్పష్టమవుతోందని న్యాయస్థానం తెలిపింది. రవికుమార్ ప్రభుత్వ ఉద్యోగి పరిధిలోకి వస్తారని స్పష్టం చేసింది.

పేజి 2లో

# సంపాదకీయం

## అమెరికా అధర్మానికి అంతెక్కడ

బలప్రయోగం, బెదిరింపుల ద్వారా వెనెజువెలా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించేందుకు లేదా ఆ దేశంపై పెత్తనం చెలాయించేందుకు ఏ సభ్యదేశానికైనా హక్కు ఉందా? అనేదే భద్రతామండలి ముందు ప్రస్తుతం ఉన్న అంశం. ఇది ఐక్యరాజ్యసమితి అధికారపత్రం (చార్టర్)లోని సెక్షన్ 4తో నేరుగా ముడివడివుంది. ప్రపంచ దేశాల ప్రాదేశిక సమగ్రత, రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా బలప్రయోగం లేదా బెదిరింపులకు పాల్పడడాన్ని ఆ నిబంధన నిషేధించింది. ఆ నియమాన్ని సమర్థించి, స్థిరపరచడమా లేక ఉపేక్షించి వదిలివేయడమా అనే విషయమై భద్రతా మండలి నిక్కచ్చిగా నిర్ణయం తీసుకోవాలి. ఆ నిబంధనను ధ్రువీకరించని పక్షంలో తీవ్రమైన పర్యవసానాలు సంభవిస్తాయి 1947 నుంచి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో తమకు ప్రతికూలంగా ఉన్న ప్రభుత్వాలను మార్చివేసి, సానుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకు అమెరికా పదేపదే బలప్రయోగం, రహస్య చర్య, రాజకీయ కౌటిల్యానికి పాల్పడింది. 1947ఉ89 సంవత్సరాల మధ్య వివిధ దేశాలలో ప్రభుత్వాల మార్పునకు అమెరికా 70 సార్లు ప్రయత్నించిందని రాజనీతిశాస్త్ర విదుషీమణి ాఱఅఅంవఎ ా’ =శీబతీఎవ 2018లో తన పరిశోధనగ్రంథం ‘జశీజవతీ =వస్త్రఱఎవ జష్ట్రఱఅస్త్రవ’లో విపులంగా వెల్లడించారు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన అనంతరం కూడా ఈ అధర్మ కార్యకలాపాలను అమెరికా కొనసాగించింది. భద్రతా మండలి అనుమతి, ఆమోదం లేకుండానే అమెరికా 1989 నుంచి ఇరాక్ (2003), లిబియా (2011), సిరియా (2011) నుంచి, హొండురాస్ (2009), ఉక్రెయిన్ (2014), వెనెజువెలా (2002 నుంచి)తో సహా వివిధ దేశాలలో వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చివేసి, అనుకూల పాలకులను అధికారానికి తీసుకువచ్చేందుకు పూనుకుని చాలా వరకు సఫలమయింది. ఇందుకు అమెరికా సువ్యవస్థిత పద్ధతులను అనుసరించింది. బాహాట యుద్ధం, రహస్య గూఢచార కార్యకలాపాలు, అశాంతిని రగుల్కొల్పడం, సాయుధ బృందాలకు మద్దతు ఇవ్వడం, మాధ్యమాలను ఉపయోగించుకోవడం, సైనిక, పౌర అధికారులకు లంచాలు ఇవ్వడం, ప్రతికూల నేతలను హతమార్చడం, ఫాల్స్‌ఫ్లాగ్ కార్యకలాపాలు (యుద్ధానికి సాకులు సృష్టించడం, ప్రత్యర్థి నేతలను అప్రతిష్ఠ పాలుచేయడం, ప్రజాభిప్రాయాన్ని సానుకూలంగా రూపొందించడం మొదలైనవి), ఆర్థికవ్యవస్థను కుదేలుపరచడం మొదలైనవి ఆ పద్ధతులలో కొన్ని. ఈ అధర్మ చరిత్ర అంతా సవివరంగా లిఖితమై ఉంది. ఐక్యరాజ్యసమితి అధికార పత్రం నిర్దేశాలకు ఇవన్నీ పూర్తిగా విరుద్ధమైనవి. ప్రపంచవ్యాప్తంగా పలుదేశాలలో కొనసాగుతున్న హింసాకాండలు, సంఘర్షణలు, రాజకీయ అస్థిరత, ప్రజల బతుకులు బుగ్గిపాలు కావడం మొదలైన బాధాకర పరిణామాలన్నీ అమెరికా పాల్పడిన, పాల్పడుతోన్న ఆ అధర్మ చర్యల ఫలితాలే. వెనెజువెలా విషయంలో ఇటీవల అమెరికా వ్యవహరించిన తీరుతెన్నుల చరిత్ర అందరికీ తెలిసిందే. ఏప్రిల్ 2002లో వెనెజువెలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు గురించి అమెరికాకు ముందుస్తుగా తెలుసు. ఆ చర్యను పూర్తిగా ఆమోదించింది కూడా. 2010 దశకంలో, ముఖ్యంగా 2014లో ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు నిర్వహించిన పౌర సమాజ బృందాలకు ఆర్థిక అండదండలు పుష్కలంగా అందించింది. ఆ నిరసనకారులపై వెనెజువెలా ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకున్నప్పుడు అమెరికా దానిపై అనేక ఆంక్షలు విధించింది.

2017లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ సమావేశాల సందర్భంగా లాటిన్ అమెరికా నాయకులకు ఇచ్చిన ఒక విందు సందర్భంగాఉ వెనెజువెలాలో ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకై ఆ దేశాన్ని దురాక్రమించే ప్రతిపాదన గురించి నాటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా చర్చించారు. 2017 నుంచి 2020 వరకు వెనెజువెలా ప్రభుత్వరంగ చమురు సంస్థపై అమెరికా విస్తృత ఆంక్షలు విధించింది. 2016ఉ20 సంవత్సరాల మధ్య వెనెజువెలాలో చమురు ఉత్పత్తి 75 శాతం మేరకు పడిపోయింది. నిజమైన తలసరి జీడీపీ 62 శాతం మేరకు తగ్గిపోయింది. అమెరికా ఏకపక్షంగా వెనెజువెలాకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ చర్యలను ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ పలుమార్లు ఖండించింది. 2019 జనవరి 23న వెనెజువెలా ‘తాత్కాలిక అధ్యక్షుడు’గా జువాన్ గువాయిడోను అమెరికా ఏకపక్షంగా గుర్తించింది. ఆ తరువాత అయిదురోజులకు ఆ దేశంలో 700 కోట్ల డాలర్ల సార్వభౌమిక ఆస్తులను అమెరికా స్తంభింప చేసి, తాను గుర్తించిన తాత్కాలిక అధ్యక్షుడికి నిర్దిష్ట ఆస్తులపై అధికారాలు కల్పించింది. వెనెజువెలాకు వ్యతిరేకంగా అమెరికా అటువంటి కార్యకలాపాలకు రెండుదశాబ్దాలకు పైగా నిర్విరామంగా పాల్పడింది.

అమెరికా ప్రపంచవ్యాప్తంగా దుందుడుకు విధానాలనే అనుసరిస్తోంది. గత ఏడాది ఏడు దేశాలపై బాంబు దాడులు నిర్వహించింది. వాటిలో ఏ ఒక్కదానికీ భద్రతామండలి అనుమతి లేదు. ఐక్యరాజ్యసమితి నియమ నిబంధనల ప్రకారం అవేవీ ఆత్మరక్షణకు నిర్వహించిన దాడులు కావు. గత నెలలో అధ్యక్షుడు ట్రంప్ ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు అయిన కొలంబియా, డెన్మార్క్, ఇరాన్, మెక్సికో, నైజీరియా మొదలైన దేశాలపై యుద్ధ చర్యలకు పూనుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వెనెజువెలా కూడా ఆ హెచ్చరికల లక్ష్యంగా ఉంది.

వెనెజువెలాపై అమెరికా జరిపిన దాడి, కొనసాగుతున్న నావికా దిగ్బంధనం స్వేచ్ఛకు దోహదం చేస్తుందా లేదా అణచివేతకు దారితీస్తుందా అనే విషయాన్ని మదింపు చేయాలని భద్రతా మండలి సభ్యదేశాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. అంతర్జాతీయ చట్టాన్ని కాపాడేందుకు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను సంరక్షించేందుకు పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత అంతర్జాతీయ చట్టం (సార్వభౌమ రాజ్యాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యక్తుల మధ్య సంబంధాలను నియంత్రించే నియమ నిబంధనల, ప్రమాణాల వ్యవస్థ)ను అనువర్తింపచేయడం ద్వారా రాజ్యాల మధ్య ఘర్షణల నివారణకోసం నానాజాతి సమితిని ఏర్పాటు చేశారు. అయితే ఈ సంస్థ అంతర్జాతీయ చట్టాన్ని కాపాడడంలో విఫలమైన పర్యవసానమే ద్వితీయ ప్రపంచయుద్ధం. ఇది సృష్టించిన ఘోర విషాదాలకు శాశ్వత పరిష్కారంగా ఐక్యరాజ్యసమితి ప్రభవించింది. ‘భావితరాలకు యుద్ధ విపత్తు అనేది వాటిల్లకుండా చూడడమే’ ఈ అంతర్జాతీయ సంస్థ మహోదాత్త లక్ష్యం. ఇప్పుడు మనం అణుయుగంలో ఉన్నామన్న వాస్తవాన్ని గుర్తుపెట్టుకుని ఇరవయో శతాబ్ది వైఫల్యాలు మరోసారి పునరావృతమవకుండా జాగ్రత్త వహించాలి. ఈ విషయంలో ఏ మాత్రం విఫలమైనా మానవాళి మనుగడ సమసిపోతుంది. మరో ప్రత్యామ్నాయ పరిస్థితి ఉండదు, ఉండబోదు.

ఐక్యరాజ్యసమితి చార్టర్ నిర్దేశించిన ఈ బాధ్యతలను నిర్వర్తించేందుకు తక్షణమే భద్రతా మండలి పూచీ వహించాలి. తక్షణ కర్తవ్యాలను పాటించేలా సంబంధిత దేశాలపై ఒత్తిడి చేయాలి; వెనెజువెలాకు వ్యతిరేకంగా ఎలాంటి బెదిరింపులు, దాడులకు పాల్పడకుండా అమెరికాను తక్షణమే నిలువరించాలి; భద్రతా మండలి అనుమతి లేకుండా వెనెజువెలాకు వ్యతిరేకంగా ప్రారంభించిన నావికా దిగ్బంధానికి అమెరికా తక్షణమే ముగింపు చెప్పాలి. ఇతర సైనిక చర్యలను కూడా నిలిపివేయాలి. వెనెజువెలా, దాని పరిసర ప్రాంతాల నుంచి తన సమస్త సైనిక దళాలను అమెరికా తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఉద్రిక్త పరిస్థితుల ఉపశమన బాధ్యత వెనెజువెలాపై కూడా ఉన్నది.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెరపైకి నదీ జలాల అంశం: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్: కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదన్నారు.

“వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయి. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసింది” అని బండి సంజయ్ అన్నారు.

## మాడుగుల హల్వా.. టేస్ట్ అదిరింది: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

ఒక స్టాల్‌లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వా రుచి చూసి.. టేస్ట్ బాగుందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను సీఎం ఆసక్తిగా తిలకించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

మొదటి పేజీ తరువాయి

రైలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. సాంకేతిక లోపంపై విచారణ చేపట్టామని తెలిపారు. బోగీలను మళ్లీ అనుసంధానం చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంజిన్ నుంచి విడిపోయాయి. ఇంజిన్ దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లింది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఇంజన్‌ను ఆపేశారు.

## పరకామణి కేసు.. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి: హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

రవికుమార్ ఆస్తులు స్వీకరించే సమయంలో తితిదే అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు, సెక్యూరిటీ అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని తెలిపింది.

పరకామణి ఘటనలో సీఐడీ, ఏసీబీ డీజీలు.. నిబంధనల మేరకు నడుచుకునేందుకు న్యాయస్థానం వెసులుబాటు కల్పించింది. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తితిదే, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులను న్యాయస్థానం ఆదేశించింది. ఏవీఎస్వో సతీష్ కుమార్ మరణంపై దర్యాప్తును వేగవంతం చేయాలని సీఐడీకి ఆదేశాలు జారీ చేసింది. కేసు తీవ్రత దృష్ట్యా ఛార్జిషీట్ దాఖలు చేసేవరకు దర్యాప్తును పర్యవేక్షిస్తామని న్యాయస్థానం తెలిపింది. సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని చట్టప్రకారం ముందుకెళ్లాలని సీఐడీ, ఏసీబీకి ఉత్తర్వులిచ్చింది. పరకామణిలో తక్షణ సంస్కరణలపై తితిదే సమర్పించిన నివేదికపై అసంతృప్తి వ్యక్తం చేసిన న్యాయస్థానం.. కానుకల లెక్కింపు విధానాన్ని ఆధునికీకరించేందుకు మెరుగైన ఆలోచనలతో ముందుకురావాలని తితిదే ఈవోను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## వైకాపాలా రప్పా రప్పా విధానం మనది కాదు

అమరావతి, జనవరి 8:వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు.



ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అస్యత ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలని లోకేశ్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి - సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు.

మంత్రులు ప్రజావేదికలో

తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. తమ తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని ఆదేశించారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పనిచేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

## భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు..

మొదటి పేజీ తరువాయి

ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తోన్న రక్తపాతానికి భారత్, చైనా, బ్రెజిల్ పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నాయని గ్రాహమ్ ఆరోపించారు. ఇకపై ఆ దేశాలు మాస్కో చమురు కొనుగోలు చేయకుండా ఈ బిల్లు అడ్డుకుంటుందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత రష్యాపై విధించిన ఆంక్షలను ఉల్లంఘించే దేశాలపై 500 శాతం టారిఫ్‌లు వేసే అధికారం యూఎస్‌కు లభిస్తుందన్నారు. ఈ బిల్లుపై త్వరితగతిన ముందుకుసాగుతామని తెలిపారు. యుద్ధం ఆపేందుకు సిద్ధమంటూ పుతిన్ మాటలు చెబుతూనే అమాయకులను చంపుతున్నారని గ్రాహమ్ మండిపడ్డారు.

కొలంబియాపై మారిన ట్రంప్ స్వరం.. గుస్తావోతో భేటీకి సిద్ధమని ప్రకటన

రష్యా చమురు కొనుగోలుదారుల్లో చైనా మొదటి స్థానంలో ఉండగా.. భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ చమురు కొనుగోళ్లపై ట్రంప్ మొదటినుంచి ఆగ్రహంతో ఉన్నారు. ఈ కారణంతోనే గతేడాది భారత దిగుమతులపై ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి (ఁతీబఎజూ ఋతీఱటటం ాఅ ×అఎఱ) చేరాయి. మరోవైపు.. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్- అమెరికా మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

## మమతా బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారు..

మొదటి పేజీ తరువాయి

కోల్‌కతాలోని ఐ-ప్యాక్ సంస్థపై దాడులు వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈఈ) సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో దాడులు చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ ఇంట్లోకి ప్రవేశించారని.. ఎలక్ట్రానిక్ పరికరాలు, పలు దస్త్రాలను సహా కీలక ఆధారాలను తీసుకెళ్లిపోయారని పేర్కొంది. సీఎం సహా ఆమె సహాయకులు, పోలీసులు వాటిని బలవంతంగా తీసుకెళ్లారని వెల్లడించింది.

బొగ్గు అక్రమ రవాణా ద్వారా ఆదాయం పొందిన వ్యక్తులకు సంబంధించి కోల్‌కతాలో ఈ సోదాలు చేపట్టినట్లు ఈడీ వెల్లడించింది. హవాలా మనీతో ఐప్యాక్‌కు సంబంధం ఉందని, ఇందులో ఓ వ్యక్తికి ఈ సంస్థకు మధ్య రూ.కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని పేర్కొంది. భారీసంఖ్యలో పోలీసు అధికారులతో ముఖ్యమంత్రి ఐప్యాక్ డైరెక్టర్ నివాసానికి వచ్చారని, అంతకుముందు వరకు సోదాలు శాంతియుతంగా, అధికారికంగా జరిగాయని ఈడీ పేర్కొంది. సాధారణ ప్రక్రియలో భాగంగానే ఈ సోదాలు జరిగాయని, ఏ రాజకీయ పార్టీ, ఏ ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని వీటిని చేపట్టలేదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్పష్టం చేసింది.

## వీధిలో ప్రతి కుక్కను తరలించమని మేము చెప్పలేదు: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

జంతువుల జనన నియంత్రణకు సంబంధించిన నిబంధనలపై ప్రధానంగా దృష్టిపెట్టాలని సుప్రీం ధర్మాసనం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. సున్నితమైన ప్రదేశాలలో భద్రతపై ఆందోళన వ్యక్తంచేసిన న్యాయస్థానం.. ఆసుపత్రి వార్డుల్లో, రోగుల చుట్టూ కుక్కలు సంచరించడానికి అనుమతించాలా అని ప్రశ్నించింది. దేశంలో కుక్క కాటు ఘటనలు ఆందోళనకర రీతిలో పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల భద్రత, ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసింది. విద్యాసంస్థలు, బస్, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఆసుపత్రులు తదితర జనసమ్మర్ద బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలు సంచరించకుండా చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆయా సంస్థల ప్రాంగణాల్లోకి అవి చొరబడకుండా కంచెలు నిర్మించాలని తెలిపింది.

## మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా? అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

“అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిది. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.

2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉంది” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## బాగున్నారా.. అమ్మా.. మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు

మొదటి పేజీ తరువాయి

మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు.

# నారాయణఖేడ్‌లో జాతీయ రహదారి మహోత్సవ కార్యక్రమం

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8 జనవరి సంగారెడ్డి**

జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్,అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు,జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు సందర్భంగా నారాయణఖేడ్ పట్టణ పరిధిలో రాజీవ్ చౌక్ నుండి వద్ద ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్ రెడ్డి,నారాయణఖేడ్ నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ఐ శ్రీశైలం వాహనదారులను ఉద్దేశించి, రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన సూచనలు మరియు సూచనలను అందించారు. వాహనదారులకు హెల్మెట్ ధరించడం మరియు సీట్ బెల్ట్ ఉపయోగించడం తప్పనిసరి అని, అదనంగా మద్యం తాగిన తరువాత వాహనం నడపకూడదని స్పష్టంగా వివరించారు. ఈ అవగాహన



కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రజలను ప్రోత్సహించడం, భద్రతా నిబంధనల పట్ల శ్రద్ధ చూపించడం లక్ష్యంగా ఉంది. కార్యక్రమంలో హెల్మెట్ ధరించిన వాహనదారులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా వాహనదారులందరికీ రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే కాకుండా, భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించడానికి ప్రజలను ప్రేరేపించడం జరిగింది. నారాయణఖేడ్ పట్టణ పరిధిలో రాజీవ్ చౌక్ వద్ద ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయబడింది.

## జహీరాబాద్‌లో నిరుపేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం చేసిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8జనవరి సంగారెడ్డి జిల్లా**

జహీరాబాద్ పట్టణంలోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఒక యువతి వివాహానికి జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా గారు ఆర్థిక సహాయం



అందించి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అస్మా మాట్లాడుతూ, మహిళలను సాధికారపరచడం మహిళా కాంగ్రెస్ ప్రథమ లక్ష్యమని, వివాహ ఖర్చుల భారం తగ్గించి అమ్మాయిల సంక్షమాన్ని ప్రోత్సహించడమే ఈ సహాయానికి ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతి తల్లి నూర్జహాన్ బేగం, సోదరుడు, టీ వై జె ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ మిద్దె మల్లేష్ యాదవ్, ఎస్ సి ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల మోహన్ దాస్ బీద తదితరులు పాల్గొని, మైనారిటీ వర్గాల అవసరాలను గుర్తించి తోడ్పాటు అందించిన అస్మా గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు సురక్ష అభియాన్ కోర్టు నుంచి ప్రధాన రహదారి వరకు అవగాహన ప్రదర్శన

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8జనవరి**

రోడ్డు సురక్ష అభియాన్ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ మంథని ఆధ్వర్యంలో నారాయణఖేడ్ కోర్టు ప్రాంగణం నుంచి ప్రధాన రహదారి వరకు




అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు,కోర్టు కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ ప్రదర్శన ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో రోడ్డు భద్రతపై సమాజంలో చైతన్యం తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు.

## మేడికుంద గ్రామ పంచాయతీ పాలకవర్గ తొలి సమావేశం

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8 జనవరి**



సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మేడికుంద గ్రామ పంచాయతీకి 2025 సంవత్సరంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీమతి నాలచెరు చంద్రకళ, గ్రామ కార్యదర్శి కే.చరణ్ రాజ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు తొలి పాలకవర్గ (బాడీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంచినీటి సరఫరా, పారిశుద్యం, నర్సరీ నిర్వహణ, విద్యుత్ సమస్యలు, నిరుపయోగ చెట్ల తొలగింపు, నల్లాలకు మూతలు ఏర్పాటు, బోర్ మోటార్ల సంరక్షణ, నీళ్లు వదిలే పనిమనిషి నియామకం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి అవసరమైన తీర్మానాలు చేశారు. గ్రామాభివృద్ధికి అందరి సహకారంతో పనిచేస్తామని సర్పంచ్ నాలచెరు చంద్రకళ తెలిపారు.

## ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటున్న మంత్రి దామోదర...

**సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి కృషితో అందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గ్ మండలం



లోని ముస్లాపూర్ గ్రామానికి చెందిన ధర్మయి లక్ష్మ తండ్రి శంకరయ్య గారి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ పంజాగుట్ట నీమ్స్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటున్న లక్ష్మ గారి ఆరోగ్యం గురించి ముస్లా పూర్ గ్రామ నాయకులు నర్సింలు మన ప్రియతమ నాయకులు దామోదర్ రాజనర్సింహ గారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆమె ఆరోగ్యం గురించి డాక్టర్ గారితో మాట్లాడి మన ప్రజా నాయకుడు ఆపద్బాంధవుడు మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారు ధర్మలక్ష్మ గారికి 5 లక్షల రూపాయల ఎల్ వో సి ఇవ్వడం జరిగింది. మంత్రి గారికి వారి కుటుంబం తరఫున ముస్లాపూర్ గ్రామ నాయకుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

## నేడే జోగిపేటలో ప్రెస్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8 జనవరి**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ కేంద్రం జోగిపేట పట్టణంలో మగ్ధూం మొహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ఉఆందోల్ నియోజకవర్గం కార్యాలయ ప్రారంభోత్సవం శుక్రవారం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ




కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ యూనియన్ల అధ్యక్షులు, పాత్రికేయ మిత్రులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్రను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరు విచ్చేసి తమ ఆతిథ్యన్ని స్వీకరించాలని కమిటీ బృందం ఆహ్వానించింది.

## కేంద్ర ప్రభుత్వ ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8జనవరి సంగారెడ్డి జిల్లా**

ప్రధాన నరేంద్ర మోడీ ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీలో భాగంగా గురువారం వట్పల్లి మండలం మరవెల్లి గ్రామంలోని భారత్ గ్యాస్ ద్వారా బిజెపి జోగిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాదరి పాపయ్య ఆధ్వర్యంలో ఆకుల యాదగిరి, అమిత్ కుమార్, మ్యాదరి సంధ్యారాణి, ఉదయ్ కుమార్, ఆకుల వినీత్ కుమార్



లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి పాపయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఈ పథకం నిరుపేదలకు అర్హులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోలేని వారు ఎవరైనా ఉంటే చేసుకొని లబ్ధి పొందాలని ఆయన అన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8జనవరి సంగారెడ్డి జిల్లా**



నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామ మందిరంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన భూపాల్ రెడ్డి గారిని అయ్యప్ప స్వాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మిబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ షెత్కార్, విఠల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ సర్పంచ్లు సంగప్ప, పండరి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అంబదాస్, నాయకులు విట్టల్, చింటూ నరేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**– మృతుడు జోగిపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ఉద్యోగస్తుడు**



సందేశం టైమ్స్:
ఆందోల్ మండలం సంగుపేట గ్రామ నివాసి రవీందర్ వయస్సు 40 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీలో ఉద్యోగం చేస్తున్నాడు. రవీందర్ కు గత కొన్ని రోజుల క్రితం చిన్న యాక్సిడెంట్ అవ్వడంతో మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆందోల్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం సమాచారం అందుకున్న పోలీసులు, ఘటన స్థలానికి చేరుకొని మృతుని యొక్క వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. గజ ఈతగాళ్ల సహాయంతో, ఎన్డీఆర్ఎఫ్ బృందం తో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం ఒకటి గంటలకు గజఅయితగాడు మెదక్ నుంచి వచ్చి మృతి చెందిన వ్యక్తిని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం జోగిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## దృష్టిలోపం గల వారి కోసం ఆధునిక సదుపాయాలతో ప్రత్యేక శ్రవణ గ్రంథలయం ప్రారంభం

**– రాష్ట్రంలోనే జిల్లాలో మొట్టమొదటిది.... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**
**– అంధులు సౌండ్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి శాసనసభ్యులు చింతా ప్రభాకర్.**




సందేశం టైమ్స్:
దృష్టిలోపం (విజువల్లీ ఛాలెంజ్డ్) గల వారికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య, సమాచారం సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లాలో అంధుల శ్రవణ గ్రంథలయం (సౌండ్ లైబ్రరీ) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మహిళా శిశు, వికలాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథలయంలో గురువారం అంధుల శ్రవణ గ్రంథలయాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య,శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సౌండ్ లైబ్రరీ ద్వారా దృష్టిలోపం గల వారు కంప్యూటర్ వినియోగం, పుస్తక పఠనం, ఇంటర్నెట్ బ్రౌజింగ్ వంటి కార్యకలాపాలను స్వయంగా నిర్వహించగలరని తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో కంప్యూటర్‌ను పూర్తి స్థాయిలో ఆపరేట్ చేయడం, చదువు, అభ్యాసం, డాక్యుమెంట్ల వినియోగం వంటి పనులు సులభంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ లైబ్రరీలో భారతీయ భాషల స్కాన్ అండ్ రీడ్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. దీని ద్వారా విజువల్లీ ఛాలెంజ్డ్ విద్యార్థులు ముద్రిత పుస్తకాలను నేరుగా స్కాన్ చేసి చదవగలరని చెప్పారు. ఆఫ్‌లైన్‌తో పాటు గూగుల్ ఏఐ ఆధారిత ఆన్‌లైన్ విధానాలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. దృష్టిలోపం గల వారి వినియోగానికి అనుగుణంగా 10 ఏంజెల్ ప్లేయర్లు (డీజీ ప్లేయర్లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా స్కాన్ చేసిన పుస్తకాలు, ఎడిటబుల్ ఫైళ్లు, పీడీఎఫ్ ఫార్మాట్లో ఉన్న పుస్తకాలను కాపీ చేసి వినియోగించుకోవచ్చని, కంప్యూటర్ అవసరం లేకుండానే తెలుగు, హిందీతో తదితర భారతీయ భాషల పుస్తకాలను ఆడియో రూపంలో వినే సౌకర్యం ఉందని, భారతీయ యాసతో స్పష్టంగా చదివే విధానం ఈ లైబ్రరీ ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. అలాగే బ్రెయిలీ ప్రింటింగ్ సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంగ్లీష్ లేదా తెలుగు భాషల్లో ఉన్న పుస్తకాలను (పీడీఎఫ్, జేపీజీ లేదా ముద్రిత రూపంలో) బ్రెయిలీ లిపిలోకి మార్చి ముద్రించడం ద్వారా దృష్టిలోపం గల వారు బ్రెయిలీ లిపి ద్వారా పుస్తకాలను చదవగలరని వివరించారు. ఈ సౌండ్ లైబ్రరీ దృష్టిలోపం గల విద్యార్థుల విద్యా పురోగతి, స్వావలంబనకు తోడ్పడటంతో పాటు ఆధునిక సాంకేతికతను వారికి మరింత దగ్గర చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. శాసన సభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, ఎక్కడా లేని విధంగా దృష్టిలోపం గల వారి కోసం జిల్లాలో శ్రవణ గ్రంథలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. దివ్యాంగులు ఈ సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఆలోచన మేరకు ఈ సౌండ్ లైబ్రరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకున్నప్పుడే దీని సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షంచారు. అంతకు ముందు లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు నిర్వహించి, ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షమ శాఖ అధికారి లలిత కుమారి, జిల్లా గ్రంథలయ కార్యదర్శి వసుంధర, పంచాయతీ రాజ్ శాఖ డీఈ దీపక్, వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, డీడబ్ల్యూఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ సర్పంచ్, ఉప సర్పంచులకు ఆశీర్వాద సన్మానం

**సందేశం టైమ్స్:నారాయణ ఖేడ్ నియోజకవర్గ ఇంచార్జి 8జనవరి**

పూజ్య గురువర్యులు ష.బ్ర.108 శ్రీ శ్రీ గంగాధర శివచార్య స్వామి జయంతి సందర్భంగా వీరశైవ సర్పంచులు, ఉప సర్పంచులకు ఆశీర్వాద సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్ప గారి భవ్య మందిరంలోని గర్భాలయ ప్రధాన ద్వారంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వీరశైవ లింగాయత్ భక్తుల సమక్షంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచులను గురువర్యులు ఆశీర్వదించి సన్మానించారు. అల్లాదుర్గం మండలంలోని బహిరన్ దిబ్బ గ్రామ సర్పంచ్ పాంపాటి వీరప్పను గురువర్యులు ఆశీర్వదించి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సంఘం తరపున నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.



# సంక్రాంతి సందర్భంగా చైనా మాంజా పట్ల జాగ్రత్త

**సందేశం టైమ్స్:** ఝరాసంగం మండలంలోని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి పటేల్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగరవేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. పతంగులు ఎగరవేయడంలో పిల్లలు చైనా మాంజకు దూరంగా ఉండేటట్లుగా తీసుకోవాలని తెలియజేస్తూ మరియు పిల్లలు పైన కరెంటు స్తంభాలు చూసుకొని గాలిపటాలు ఎగురవేసినట్లు తల్లిదండ్రులు గమనించాలని తెలియజేయడం జరిగింది.గత కొన్ని రోజులుగా చైనా మంజా వినియోగం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ఫిర్యాదులు పెరగడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి ప్రత్యేక దృష్టి సారించి ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక విచారణలో ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి ఆర్డర్ ఆధారంగా కొంతమంది దుకాణదారులు చైనా మంజాను తెప్పిస్తున్నట్లు వెల్లడైంది. ఇండస్ట్రియల్ అవసరాల కోసం తయారు చేసే ప్రత్యేక దారాన్ని మాంజాగా ఉపయోగిస్తూ యువకులు గాలిపటాలు ఎగురవేస్తున్నారని పోలీసులు గుర్తించారు. సాధారణ మాంజాతో పోలిస్తే తక్కువ ధరకు లభిస్తుండటంతో చైనా మంజా వాడకం పెద్ద ఎత్తున పెరిగిందని అధికారులు తెలిపారు. చైనా మంజా వల్ల పక్షులు, జంతువులు మాత్రమే కాకుండా ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు కూడా



ప్రాణాపాయం పొంచి ఉందని పోలీసులు హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా చైనా మంజా నిల్వ చేయడం, విక్రయించడం, వినియోగించడం నేరమని స్పష్టం చేసిన అధికారులు, ఈ తరహా కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. కాబట్టి మండలంలో వివిధ గ్రామాల ప్రజలు సంక్రాంతి పండుగను కుటుంబంతో సంతోషంగా జరపాలని ఎస్సై క్రాంతి పటేల్ తెలియజేయడం జరిగింది.

# బీసీలకు అన్యాయం జరుగుతుందని. మునిపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం.

**సందేశం టైమ్స్:** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమం వివరాలు



**ఇక్కడ ఉన్నాయి:**

కార్యక్రమ వివరాలు:

- వేదిక: మునిపల్లి మండల కార్యాలయం.
- నిర్వహణ: తెలంగాణ రాజ్యాధికార పార్టీ.
- ముఖ్య ఉద్దేశ్యం: బీసీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై మరియు సంక్షమ పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యన్ని నిరసిస్తూ గారికి వినతి పత్రం అందజేయడం.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

- రమేష్ యాదవ్: తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి.
- యూసుఫ్: మునిపల్లి మండల అధ్యక్షులు.
- శేఖర్: మండల కార్యదర్శి.
- ఇతర నాయకులు: మైబల్లి, నగేష్ మరియు బీసీ సంఘాల ప్రతినిధులు.
- బీసీల హక్కుల కోసం మరియు సంక్షమ పథకాల సరైన అమలు కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ చేస్తున్న ఈ ప్రయత్నం

# అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ..

**- విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి రామనాథం వెల్లడి**

**సందేశం టైమ్స్:** అశ్వారావుపేట : తెలంగాణలో అధికారం దిశగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేస్తుందని దీనికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుగుదేశం ఖమ్మం పార్లమెంటరీ నేత వాసిరెడ్డి రామనాథం తెలిపారు. గురువారం అశ్వరావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన కూటమి మాదిరిగానే తెలంగాణలో ఇకనుండి జరగబోయే ప్రతి ఎన్నికలలో కూడా కూటమి పోటీ చేస్తుందని,



రాబోయే మున్సిపల్, మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలలో, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల ఐక్య కూటమి ఆధ్వర్యంలో అభ్యర్థులు బరిలో ఉంటారని వారు తెలిపారు.

గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ విద్యా వైద్యం మౌలిక సదుపాయాలతో పాటుగా తెలంగాణలో పటేల్ పట్వారి విధానాన్ని రద్దుచేసి పేదలకు భూమి హక్కులు ఇచ్చింది, రెండు రూపాయలకే కిలో బియ్యం పేదవాడి ఆకలి తీర్చిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీ దే.పక్క గృహాలకు శ్రీకారం చుట్టింది, పెన్షన్ విధానాన్ని కూడా అమలు వచ్చింది. నేడు ఈ ప్రభుత్వాలు కేవలం కమిషన్ల దందాగా ఏర్పాటు చేసి పాలన ఒక వ్యాపారంగా చేస్తూ ప్రజలను విస్మరిస్తుంది ఈ ప్రభుత్వము యొక్క విధానం ఏమిటి అంటే దాచుకో దోచుకో పేదవాడికి మాత్రం ఆకలిని తీర్చేటట్టుగా గత ప్రభుత్వం కానీ ఈ ప్రభుత్వం గానీ చేసిన దాఖలా లేదు. మరలా తెలంగాణలో పూర్వ వైభవం పార్టీని తెలుగుదేశం ముందుకు తీసుకురావాలని ఈ సమావేశంలో చర్చించడమైనది. మండలాలు ఏర్పాటు చేసి ఎమ్మార్వో ఎండిఓ గవర్నమెంట్ హాస్పటల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయనైనది.తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలో మరింత బలంతో పోటీలో దిగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్ అశ్వరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర మండల పార్టీ అధ్యక్షులు నార్లపాడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఉప్పల బ్రహ్మేంద్రరావు పట్టణ అధ్యక్షులు అంకుల్ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు నాని, మాజీ మండల అధ్యక్షులు కోరుకొండ మోహన్ రావు, ఉదయ్ కుమార్, మోసే వెంకటేశ్వరరావు, వలి

# పాఠశాలలకు అభ్యాస దీపికలు

**సందేశం టైమ్స్:** పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని పుల్కల్ ఎంఈఓ శంకర్ ఆకాంక్షంచారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా శాఖ రూపొందించిన 'అభ్యాస దీపిక'లను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి సబ్జెక్టులపై పట్టు సాధించాలని సూచించారు. అభ్యాస దీపికలను సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ గ్రేడ్లు సాధించడం సులభమవుతుందన్నారు. సమయాన్ని వృథ చేయకుండా లక్ష్యం వైపు సాగాలన్నారు

# ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్‌కు మేడారం జాతర ఆహ్వానం



**సందేశం టైమ్స్:** ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)ని మంత్రులు సీతక్క, కొండా సురేఖ కలిసి మేడారం సమ్మక్కఉసారలమ్మ జాతరకు అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందజేశారు. ప్రపంచ ప్రఖ్యాత గిరిజన జాతరగా నిలిచిన మేడారం జాతరలో పాల్గొనాలని మంత్రులు కేసీఆర్‌ను కోరారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మేడారం జాతరకు విశేష ప్రాధాన్యం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జిల్లాస్థాయి భగవద్గీత పోటీల్లో పాల్గొన్న శ్రీ భాషిత విద్యార్థులు


**సందేశం టైమ్స్:** జిల్లాస్థాయి లో భగవద్గీత పారాయణ/పఠన పోటీల్లో శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలు విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, నైతిక విలువలు, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడ్డాయి. శ్రీ బాలాజీ సత్సంగ్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో శ్రీ భాషిత పాఠశాల నుండి ఎస్. కౌశిక్ నాలుగవ తరగతి, విథున్ రాజ్ ఐదవ తరగతి, యక్షత్ నాయుడు నాలుగవ తరగతి, ఆద్య ఐదవ తరగతి, విజ్ఞాన్ యాదవ్ 4వ తరగతి వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను శుద్ధ ఉచ్చారణతో, భావవ్యక్తీకరణతో పఠించి ప్రేక్షకులూ, నిర్వాహకుల ప్రశంసలు పొందారు.విద్యార్థుల ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సంస్కృతి పట్ల అవగాహన ఈ కార్యక్రమంలో స్పష్టంగా



కనిపించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్, విద్యార్థులను అభినందిస్తూ, మాట్లాడుతూ భగవద్గీత వంటి మహత్తర గ్రంథం ద్వారా విద్యార్థులు జీవన విలువలను అలవర్చుకోవడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులను పాల్గొన్నారు.

# నాన్న ఛాతీనే పట్టు పాన్పు

**సందేశం టైమ్స్:** భక్తుల శరణుఘోషలు, విపరీతమైన చలి.. ఇవేమీ లెక్క చేయకుండా నాన్న ఛాతీపై హాయిగా నిద్రపోతున్న కన్నెస్వామి ఫొటో వైరలవుతోంది. తండ్రితో కలిసి ఆ



మణికంఠుడిని దర్శించుకుని ఈ చిన్నారి అలసిపోయింది. నాన్న గుండెచప్పుడే గుడి గంటలుగా, ఆయన ఒడే పట్టుపాన్పుగా, ప్రపంచంలోనే సురక్షత ప్రదేశంగా భావించి నిద్రపోయింది. ఆ తండ్రి కూడా బిడ్డ నిద్రకు భంగం కలిగించకుండా కదలకుండా ఉండిపోయాడు. ఎంతైనా అమ్మాయికి తండ్రే కదా సూపర్ హీరో.

# సంక్రాంతి వేళ హరిదాసు కు చిరు సత్కారం

## ఆధ్యాత్మిక సామాజిక సేవకుడు పారేపల్లి సాయిబాబు

**సందేశం టైమ్స్:** హరిదాసు కు గౌరవం సంక్రాంతి పండుగ పర్వదినాన పల్లె పల్లెలు గ్రామ గ్రామాన వీధి వీధి నా పట్టణాల్లో సైతం హరిదాసుల వారు గంగిరెద్దుల వాళ్ళు సందడి చేస్తూ హరినామ సంకీర్తనలు త్యాగరాజు అన్నమాచార్య కృతులు పాడుతూ మనందరినీ భక్తి పారవశ్యంతో కనువిందులను గావిస్తారు దశాబ్దాలుగా



పురాతన కాలం నుండి సంప్రదాయబద్ధంగా వచ్చే ఈ హరిదాసులు రాను రాను కనుమరుగవుతున్నారు కానీ అక్కడక్కడ ఒకళ్ళిద్దరు మాత్రమే మన వీధులలో కనబడుతున్నారు హరిదాసులు పాడే సంకీర్తనలు మన భావితరాల వారికి మన పిల్లలకు చూపించాల్సిన అవసరం ఉంది ఆ కోవలోనే రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తన గానంతో హరిదాసు సంకీర్తనల ద్వారా ఇంటింటికీ వెళ్తున్న తుర్లపాడు కు చెందిన చప్పిడి వెంకట నారాయణ హరిదాసు స్థానిక ఆధ్యాత్మిక సామాజిక సేవకుడు పారేపల్లి సాయిబాబు నివాసానికి వచ్చి సంకీర్తనలు పాడి ఆనందంపజేశాడు ఈ సందర్భంగా ఆయనకు 5 కేజీలు బియ్యం మరియు శాలువాతో చిరు సత్కారం చేసి గౌరవించారు

# 10ఏళ్లుగా ఎమ్మెల్యేలుగా చేసిన అభివృద్ధి ఏది: ఎంపీ రఘునందన్



**సందేశం టైమ్స్:** నర్సాపూర్ నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా పేదలకు జరిగిన మేలేమీ లేదని ఎంపీ రఘునందన్రావు విమర్శించారు. మంత్రిగా సునీతా లక్ష్మరెడ్డి హయాంలో కానీ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కానీ పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని మండిపడ్డారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు ఇచ్చిన పట్టాలే తప్ప, నేటికీ కొత్త ఇళ్లు నిర్మించలేదన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోందని

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..!

**- కోహిర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్.**

**సందేశం టైమ్స్:** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షమ రెసిడెన్షియల్ పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోహ్లీ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు, నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక వేగంతో నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకపోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని సూచించారు.





పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.